నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
4 సెప్టెంబర్ 2024
పేజీలు 8



### రేగన్ స్మిత్

అమెరికన్ స్విమ్మర్ రేగన్ స్మిత్ 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో ప్రపంచ రికార్డు సృష్టించింది. యూఎస్ ఒలింపిక్స్ ట్రయల్స్‌లో భాగంగా జూన్ 18న జరిగిన ఈవెంట్‌లో 22 ఏండ్ల రేగన్ స్మిత్ 57.13 సెకన్లలో గమ్యాన్ని చేరుకుంది. దీంతో ఏడాది క్రితం ఆస్ట్రేలియా స్విమ్మర్ కైలీ మెక్ కియోన్ నెలకొల్పిన 57.33 సెకన్ల రికార్డు కనుమరుగైంది.

5వ పేజీ తరువాయి

- ఇండో-పసిఫిక్ రీజియన్‌లో ఒక క్రమబద్ధ వాతావరణం పాదుకోల్పడానికి స్ట్రెయిట్ ఆఫ్ మలక్కా అండ్ సింగపూర్ (ఎస్‌వోఎంఎస్) ప్రాంతంలో మలేషియా-భారత్ మధ్య ఒక సహకార యంత్రాంగ ఆవశ్యకత ఉంది. సుస్థిర సముద్ర పర్యావరణ పరంగాను, భద్రతా పరంగాను భారత ప్రతిపాదిత ఇండో-పసిఫిక్ ఓషన్ ఇనిషియేటివ్ లక్ష్యాల సాధనకు పసిఫిక్ తీర దేశమైన మలేషియా తోడ్పాటు సైతం ఆవశ్యకం.
- అదేవిధంగా ఆగ్నేయాసియా ప్రాంతంలో ప్రాంతీయ భద్రత, ఉగ్రవాద నిర్మూలనకు ఇరుదేశాల మధ్య సైనిక సహకారం సమాచార మార్పిడి ఆవశ్యకత కూడా ఉంది. ఈ దిశగా ఇప్పటికే భారత్-మలేషియాలు 1993లోనే డిఫెన్స్ కో ఆపరేషన్ మెమొరాండంపై సంతకాలు చేసి క్రమం తప్పకుండా సముద్ర లక్ష్మణ, ఉదర శక్తి, హరిమౌ శక్తి వంటి ఉమ్మడి సైనిక విన్యాసాలు చేపడుతున్నాయి.

4) **సంస్థాగత సహసభ్యత్వాలు**

- భారత్-మలేషియా అనేక లక్ష్యాల సాధన కోసం కృషి చేస్తున్న సంస్థలు/ కూటముల్లో సహ సభ్యులుగా ఉంటూ సన్నిహితంగా వ్యవహరిస్తున్నాయి. అలీనోద్యమం, కామన్వెల్త్, జీ-15, జీ77 వంటి కూటములతో పాటు ఆసియాన్ ప్లస్, తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల (ఈస్ట్ ఆసియా సమ్మిట్)లో పాలుపంచుకున్నాయి. ఈ సహకారం మరిన్న కూటములకు, సదస్సులకు సైతం ఇంకనూ విస్తరించాల్సి ఉంది. తాజాగా బ్రిక్స్, ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ వంటి వాటిలో సభ్యత్వానికి కూడా మలేషియా మొగ్గ చూపుతుంది.

5) **పౌర సంబంధాలు**

- అమెరికా తర్వాత భారతీయ మూలాలు ఉండి (పీఐవో) అత్యధిక జనాభాను మలేషియా కలిగి ఉంది. మలేషియాలో సుమారు 2.95 మిలియన్ల ప్రవాస భారతీయులు ఉన్నారు. వీరిలో అత్యధిక మంది తమిళులు. అయితే ఉపాధి నిమిత్తం వలసకు వెళ్లిన అనేక మంది ముఖ్యంగా అక్రమ వలసదారులు అక్కడ తీవ్ర శ్రమదోపిడీ, మానవ అక్రమ రవాణా వంటి దాష్టీకాలకు గురవుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కూడా ప్రస్తుతం ఒక పరస్పర అంగీకార ఒప్పందం కుదిరింది.
- ఈ విధంగా బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను ఇరుదేశాలు కలిగి ఉన్నప్పటికీ మలేషియా రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలో చైనా ప్రభావం పెరగడం, అ2ధిక దిగుమతి సుంకాలు, విద్వేషపూరిత ప్రసంగాలు, మనీలాంగరింగ్ నేరారోపణలున్న జాకీర్ నాయక్‌కు మలేషియా ఆశ్రయం కల్పించడం, భారత్ అభ్యర్థించినా అతడిని అప్పగించకపోవడం, కశ్మీర్ అంశంపై ఐక్యరాజ్య సమితిలో మలేషియా భారత్‌ను దురాక్రమణదారుగా వర్ణించడం, భారత పౌరసత్వ సవరణ చట్టానికి సంబంధించి గత మలేషియా ప్రధాని మహాతీర్ మొహమ్మద్ విమర్శలు చేయడం వంటి స్పర్థలతో పాటు భారత్ ప్రతీకార చర్యగా మలేషియా నుంచి పామాయిల్ కొనుగోళ్లు నిలిపివేయడం, కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో మలేషియా ప్రజలను నిర్బంధించడం వంటి అంశాలు ఇరుదేశాల దౌత్య సంబంధాల్లో కొంత ఒడిదొడుకులు తీసుకువచ్చాయి. అయితే మలేషియాలో పాలకులు మారడం, విదేశాంగ విధానాల్లో మార్పులు తెచ్చుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న, జనాభా డివిడెంట్ భారగా గల భారత్‌తో సత్సంబంధాలకు ప్రస్తుత పాలకులు మొగ్గ చూపడం తాజా పరిణామం. ఇటీవల మలేషియా ప్రస్తుత ప్రధాని అన్వర్ ఇబ్రహీం భారత్ పర్యటన సందర్భంగా మాట్లాడుతూ భారత దౌత్య విధానం, సమన్వయ ధోరణి, అంతర్జాతీయ వివాదాల విషయంలో భారత్ చాతుర్యత, అభివృద్ధి దిశగా కృషి సారించే నేర్పరితనం, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌ను భారత్ నిర్వహించిన విధానాల గురించి కొనియాడారు.
- అంతేకాకుండా ఈ పర్యటనలో అనేక ఒప్పందాలు కుదుర్చుకోవడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సహకారాల దిశగా చర్చించుకునేందుకు సుముఖత వ్యక్తం చేశారు.
- ఈ పరిణామాలన్నింటినీ మెరుగవుతున్న భారత్-మలేషియా సంబంధాలకు సంకేతాలుగానే చెప్పుకోవచ్చు.

3వ పేజీ తరువాయి

**అంశాలవారీగా పాల్గొనే క్రీడాకారులు**

| క్రీడ | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|
| 1) ఆర్చరీ | 3 | 3 | 6 |
| 2) అథ్లెటిక్స్ | 28 | 10 | 38 |
| 3) బ్యాడ్మింటన్ | 7 | 6 | 13 |
| 4) సైక్లింగ్ | 1 | 1 | 2 |
| 5) జూడో | 1 | 1 | 2 |
| 6) కనోయింగ్ | 1 | 2 | 3 |
| 7) పవర్ లిఫ్టింగ్ | 2 | 2 | 4 |
| 8) రోయింగ్ | 1 | 1 | 2 |
| 9) షూటింగ్ | 7 | 3 | 10 |
| 10) స్విమ్మింగ్ | 1 | 0 | 1 |
| 11) టేబుల్ టెన్నిస్ | 0 | 2 | 2 |
| 12) తైక్వాండో | 0 | 1 | 1 |
| **మొత్తం** | **52** | **32** | **84** |

**భారత్ సాధించిన పతకాలు**

| క్రీడ | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|
| 1) అథ్లెటిక్స్ | 4 | 9 | 5 | 18 |
| 2) షూటింగ్ | 2 | 1 | 2 | 05 |
| 3) బ్యాడ్మింటన్ | 2 | 1 | 1 | 04 |
| 4) స్విమ్మింగ్ | 1 | 0 | 0 | 01 |
| 5) టేబుల్ టెన్నిస్ | 0 | 1 | 0 | 01 |
| 6) ఆర్చరీ | 0 | 0 | 1 | 01 |
| 7) పవర్ లిఫ్టింగ్ | 0 | 0 | 1 | 01 |
| **మొత్తం** | **9** | **12** | **10** | **31** |

**భారత్ సాధించిన పతకాలు**

| సంవత్సరం | పతకాలు | సంవత్సరం | పతకాలు |
|---|---|---|---|
| 1972 | 1 | 1984 | 4 |
| 2004 | 2 | 2012 | 1 |
| 2016 | 4 | 2020 | 19 |
| మొత్తం | | | **31** |

**పారాలింపిక్స్ సంవత్సరాలు, వేదికలు**

| | ఆతిథ్య నగరం | దేశం | పాల్గొన్న దేశాలు | క్రీడలు | క్రీడాంశాలు | అత్యధిక పతకాలు పొందిన దేశాలు |
|---|---|---|---|---|---|---|
| 1) 1960 | రోమ్ | ఇటలీ | 23 | 8 | 57 | ఇటలీ |
| 2) 1964 | టోక్యో | జపాన్ | 21 | 9 | 144 | యూఎస్‌ఏ |
| 3) 1968 | టెల్ అవీవ్ | ఇజ్రాయెల్ | 29 | 10 | 181 | యూఎస్‌ఏ |
| 4) 1972 | హైడెల్‌బర్గ్ | పశ్చిమ జర్మనీ | 41 | 10 | 187 | పశ్చిమ జర్మనీ |
| 5) 1976 | టొరంటో | కెనడా | 32 | 13 | 447 | యూఎస్‌ఏ |
| 6) 1980 | అర్‌నెహమ్ | నెదర్లాండ్స్ | 42 | 12 | 489 | యూఎస్‌ఏ |
| 7) 1984 | న్యూయార్క్ సిటీ | యూఎస్‌ఏ | 45 | 15 | 300 | యూఎస్‌ఏ |
| 1984 | స్టోక్ మాండేవిల్లే | యూకే | 41 | 10 | 603 | గ్రేట్ బ్రిటన్ |
| 8) 1988 | సియోల్ | దక్షిణ కొరియా | 61 | 17 | 732 | యూఎస్‌ఏ |
| 9) 1992 | బార్సిలోనా | స్పెయిన్ | 82 | 20 | 555 | యూఎస్‌ఏ |
| 1992 | మాడ్రిడ్ | స్పెయిన్ | 75 | 20 | 555 | యూఎస్‌ఏ |
| 10) 1996 | అట్లాంటా | యూఎస్‌ఏ | 104 | 17 | 508 | యూఎస్‌ఏ |
| 11) 2000 | సిడ్నీ | ఆస్ట్రేలియా | 121 | 19 | 551 | ఆస్ట్రేలియా |
| 12) 2004 | ఏథెన్స్ | గ్రీస్ | 136 | 19 | 518 | చైనా |
| 13) 2008 | బీజింగ్ | చైనా | 146 | 19 | 472 | చైనా |
| 14) 2012 | లండన్ | యూకే | 164 | 20 | 503 | చైనా |
| 15) 2016 | రియో డి జనీరో | బ్రెజిల్ | 159 | 22 | 528 | చైనా |
| 16) 2020 | టోక్యో | జపాన్ | 163 | 22 | 539 | చైనా |
| 17) 2024 | పారిస్ | ఫ్రాన్స్ | 168 | 22 | 549 | – |

# Scholarships




**Scholarship Name :** Reliance Foundation Undergraduate Scholarships 2024-25

**Description:** The Reliance Foundation Undergraduate Scholarships aim to support meritorious students from all corners of the country in pursuing their undergraduate education. This empowers them to continue their studies, become successful professionals, and realize their dreams, unlocking their potential to uplift themselves and their communities and contribute towards India's future socio-economic development.

**Eligibility:**
- Students must be enrolled in the first year of a full-time regular undergraduate (UG) degree in any stream at a recognised Indian institute.
- Must have passed Class 12 with a minimum of 60% marks
- The annual household income should be up to INR 15,00,000 per year (preference will be given to those students whose family income is less than INR 2,50,000)
- Open for resident Indian citizens only. An aptitude test is mandatory.

**Prizes & Rewards:** Up to INR 2,00,000 over the duration of the degree

**Last Date to Apply:** 06-10-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/RFS11




**Scholarship Name :** SBIF Asha Scholarship Program 2024

**Description:** The SBIF Asha Scholarship Program 2024, one of India's largest scholarship programs, is an initiative of the SBI Foundation. This scholarship aims to provide financial assistance to meritorious students from low-income families across India, ensuring the continuity of their education.

**Eligibility:** Open to school students from Class 6 to 12 and undergraduate & postgraduate students from the top 100 NIRF universities/colleges, undergraduate students from IITs, and students pursuing MBA/PGDM courses from IIMs. Applicants must have scored a minimum of 75% marks in the previous academic year. Their gross annual family income must be up to INR 6 lakh (Up to INR 3 lakh for Class 6-12 students).

**Prizes & Rewards:**
- Classes 6 to 12: INR 15,000 each
- UG Students: Up to INR 50,000
- PG Students: Up to INR 70,000
- UG Students from IITs: Up to INR 2,00,000
- MBA Students from IIMs: Up to INR 7,50,000

**Last Date to Apply:** 01-10-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/SBIFS7